క్లుప్తంగా

బీజేపీ జిల్లా కార్యవర్గంలో ముగ్గురికి చోటు


బస్వారెడ్డి


రాములు


రమేశ్‌రెడ్డి

భిక్కనూరు : కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గంలో భిక్కనూరు మండలంలోని ముగ్గురికి చోటు లభించింది. మంగళవారం జిల్లా అధ్యక్షురాలు అరుణతార ఈ మేరకు ముగ్గురికి నియమాక పత్రాలను అందజేశారు. జిల్లా కోశాధికారిగా మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బోరెడ్డి బస్వారెడ్డి, ఈసీ సభ్యులుగా భిక్కనూరుకు చెందిన బండి రాములు, రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన రెడ్డిగారి రమేష్‌రెడ్డిలను నియమించారు.

జంగంపల్లి బీజేపీ అధ్యక్షుడిగా నరేందర్



భిక్కనూరు : మండలంలోని జంగంపల్లి గ్రామ బీజేపీ అధ్యక్షుడిగా కుమ్మరి నరేందర్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని కార్యకర్తలు సమావేశమై నరేందర్‌ను తన గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్ నరేందర్‌కు నియమాక పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పిట్ల రాజయ్య, మోతే ప్రమీల, నర్సంలు, తిర్మలేష్, ప్రవీన్‌గౌడ్, నీల చంద్రం, నాగభూషణం,ప్రసాద్, రాము, సిద్దరాములు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



బాన్సువాడ : సీజనల్ వ్యాధులపై పట్టణవాసులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ అన్నారు. మంగళవారం బాన్సువాడలో సఫాయి అప్నే బీమారీ భాగావో కాంపెయిన్(ఎస్‌ఏబీబీ)లో భాగంగా పట్టణంలోని 15 వ వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించారు. దోమల మందులు పిచికారి చేయించారు. మెప్మా ఆర్పీలు ఉన్నారు.

కల్తీ మద్యాన్ని నివారించాలి



భిక్కనూరు : మండలంలో కల్తీ మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని వెంటనే అరికట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శులు శంకర్ మాదిగ, లక్ష్మన్ మాదిగ మంగళవారం ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. భిక్కనూరుకు వచ్చిన ఎక్సైజ్ సీఐ మధుసూదన్‌ను కలిసి వారు ఫిర్యాదు చేశారు. కల్తీ మద్యంను అరికట్టాలని లేకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు.

ప్రజాపాలన కేంద్రాన్ని వినియోగించుకోవాలి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని మండల ప్రత్యేకాధికారి దయానంద్ అన్నారు. మంగళవారం ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలి

బాన్సువాడ : ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ 'ఏ'లోకి మార్చే జీవో 15ను వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు గడుమల లింగం అన్నారు. మంగళవారం బాన్సువాడ ముదిరాజ్ సంఘంలో ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అధ్యక్షులు కొంకి విఠల్, సభ్యులు రాజేష్, బర్ల నారాయణ, రమేష్ తదితరులున్నారు.

కాసుల బాల్‌రాజ్‌కు సన్మానం



బాన్సువాడ : రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కాసుల బాల్‌రాజ్‌కు మంగళవారం పలువురు నేతలు, కుల సంఘాల నేతలు కలిసి సన్మానించారు. బాన్సువాడ, బీర్కూర్, నస్రూల్లాబాద్, వర్నీ, కొటగిరి, రుద్రూర్, పొతంగల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నేతలు, బీసీ కుల సంఘాల నేతలు తదితరులు సన్మానించారు.

పనిచేయని నిఘా నేత్రాలు

- పలు గ్రామాల్లో సీసీ కెమెరాల నిర్వహణ అస్తవ్యస్తం
- రూ. వేలు ఖర్చు పెట్టినా నిరుపయోగం


రాజంపేట ప్రధాన కూడలిలో పనిచేయని సీసీ కెమెరాలు

రాజంపేట : జిల్లాలోని ఆయా గ్రామాల్లో చోరీల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ వాటి నిర్వహణపై నిర్లక్ష్యం వహించడంతో అవి మూలకు పడ్డాయి. దీంతో బైక్, ఇతర చోరీలు జరిగినప్పడు వాటిని ఛేదించడం పోలీసులకు సవాలుగా మారింది. ఆరంభంలో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసినప్పటికీ వాటి నిర్వహణలో జాప్యం ఏర్పడింది. రూ. లక్షల వెచ్చించి గ్రామీణ ప్రాంతాలతో పాటు మండల కేంద్రాల్లో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, విరాళాల సహకారంతో సీసీ కెమెరాలను బిగించినప్పటికీ వాటి నిర్వహణ లేక మరుగునపడ్డాయి. రాజంపేట మండల కేంద్రంతో పాటు బస్వన్నపల్లి, ఆర్గొండ తదితర గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. గతంలో దాతలు, స్థానిక ప్రజాప్రతిధులు, ప్రజల సహకారంతో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి..

దాతల సాయంతో ఏర్పాటు చేసుకున్న ఈ సీసీ కెమెరాలు నిర్వహణ బాధ్యత ఎవరు తీసుకోవాలనే ప్రశ్న ప్రతి గ్రామంలో తలెత్తింది. ఇటీవల జిల్లా కేంద్రంతో పాటు చాలా మండలాల్లో బైక్ చోరీలు, ఇళ్లలో చోరీ ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఆర్గొండ నర్సింలు బైక్‌ను 15 రోజుల క్రితం రాజంపేట బస్టాండ్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీంతో నర్సింలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. సీసీ కెమెరాలు పనిచేస్తేనే ఇలాంటి సంఘటనలు అడ్డుకోడానికి ఆస్కారముందని పోలీసులు పేర్కొంటున్నారు. పోలీసు యంత్రాంగం కూడా నిందితులను త్వరగా పట్టుకుని శిక్షించే వీలు కలుగుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు చొరవ చూపి గ్రామాల్లో సీసీ కెమెరాలను వాడుకలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



రాజంపేట మండల కేంద్రంలో చాలా రోజులుగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఇటీవల నా బైకును ఎత్తుకెళ్లారు. మండలానికి చాలామంది వివిధ పనులకు వస్తూ వెళ్తుంటారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కెమెరాల మరమ్మతులు చేపట్టాలి.

– నర్సింలు, రాజంపేట

హాకీ టీంకు క్రీడా సామగ్రి అందజేత


క్రీడా సామగ్రి అందిస్తున్న వ్యాపారవేత్త సుభాష్‌రెడ్డి

కామారెడ్డి అర్బన్/బీబీపేట : ఇండియా సబ్ జూనియర్ సౌత్‌జోన్ హాకీ ఛాంపియన్ షిప్–2024 పోటీలకు ఎంపికైన కామారెడ్డి మండలం గర్గుల్ ఉన్నత పాఠశాల హాకీ టీంకు బీబీపేట మండలం జనగామకు చెందిన వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి, రజనీ దంపతులు రూ. 40వేల విలువైన హాకీ క్రీడా సామగ్రిని హైదరాబాద్‌లో అందజేశారు. కేరళ రాష్ట్రంలోని కొల్లంలో ఈనెల 19 నుండి 26 వరకు ఇండియ సౌత్ జోన్ హాకీ చాంపియన్ షిప్ 2024 పోటీలు జరుగనున్నాయి. గర్గుల్‌కు చెందిన మన ఊరు ఫౌండేషన్ చేసిన విజ్ఞప్తి మేరకు సుభాష్ రెడ్డి హాకీ సామగ్రి అందించినట్లు ఫౌండేషన్ చైర్మన్ కే ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కే.రాజ్‌కుమార్‌రెడ్డి, కే.భీంరెడ్డి, యూనస్, సున్నపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఏనుగు రవీందర్ రెడ్డిని విమర్శించడం తగదు'



బాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జీని కాంగ్రెస్ అధిష్ఠానమే నిర్ణయిస్తుందని, ఈ సందర్భంగా కొందరు సొంత పార్టీ నేత ఏనుగు రవీందర్ రెడ్డినే విమర్శించడం తగదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం బాన్సువాడలో ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి వర్గం నేతలు సమావేశం నిర్వహించారు. బాన్సువాడలో రెండు రోజుల క్రితం నిర్వహించిన కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో దుర్భాషలాడడంపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఏనుగు రవీందర్‌రెడ్డి కాంగ్రెస్ వర్గం నేతలు ఎలమంచలి శ్రీనివాస్ రావు, మాసాని శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యార్థుల అభివృద్ధికి కృషి



బాన్సువాడ రూరల్ : విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని కొయ్యగుట్టలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం నూతన ప్రిన్సిపల్ లక్ష్మీబాయి అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న శోభారాణి స్థానంలో లక్ష్మీబాయి ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ తెలిపారు.

టీచర్ పోస్టులను భర్తీ చేయాలి



నిజాంసాగర్(జుక్కల్) : జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ మంగళవారం జుక్కల్ మండల విద్యాశాఖ అధికారులకు ఎస్‌ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో దాదాపు అన్ని సబ్జెక్టుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్షులు పిర్దోస్, నాయకులు సాగర్, జెమాల్, విలాస్ ఉన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవలు



రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం

కామారెడ్డి అర్బన్ : రోటరీ క్లబ్‌లో సభ్యత్వం ద్వారా స్థానిక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సేవలే చేసే అవకాశం కల్గుతుందని రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ ఎలెక్టెడ్(డీజీఈ) డాక్టర్ సోమవరపు రాంప్రసాద్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక రోటరీ ఆడిటోరియంలో కామారెడ్డి రోటరీ క్లబ్ 50వ వ్యవస్థాపక, 2024–25కు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార ఉత్సవం నిర్వహించారు. అధ్యక్షుడుగా పెనుబెల్లి రాజనర్సింహారెడ్డి, కార్యదర్శిగా కొడిప్యాక సత్యనారాయణ, కోశాధికారిగా సబ్బని కృష్ణహరి బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్, అసిస్టెంట్ గవర్నర్ జ్ఞానప్రకాష్, పూర్వ అధ్యక్షుడు పి.సత్యం తదితరులున్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం చేయవద్దని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని మెల్లకుంటతండా, జప్తిజాన్కంపల్లి గ్రామాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. జీపీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యదర్శులు సవాయి, ప్రదీప్ ఉన్నారు.

దోమకొండ ఎస్సై బదిలీ



దోమకొండ : దోమకొండ ఎస్సై చిందం గణేశ్ బదిలీఅయ్యారు. రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌కు ఆయనను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో ప్రస్తుతానికి ఏఎస్సై సుబ్రమ్మణ్య చారికి ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సైని పలువురు సన్మానించారు.

ఆధ్యాత్మికం

ఎల్లారెడ్డిలో తొలిఏకాదశి ఉత్సవాలు



ఎల్లారెడ్డి : పట్టణంలోని రుక్మిణి పాండురంగ ఆలయంలో తొలి ఏకాదశి ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా దశమిని పురస్కరించుకుని రుక్మిణి–పాండురంగంకు ప్రత్యేకంగా అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వంగపల్లి నాగభూషణం, కాశీనాథ్, భక్తులు తదితరులున్నారు.

నేటి నుంచి అర్ధచాతుర్మాస మహావ్రతం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి సిరిసిల్లరోడ్డులోని శ్రీకృష్ణ గీత మందిరం ద్వాచత్వారింశ(42వ) శ్రీ అర్ధ చాతుర్మాస మహావ్రతం ఈనెల 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గీత మందిరం ప్రతినిధి అర్వపల్లి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్ధ చాతుర్మాస్యంలో భాగంగా ప్రతిరోజు ఉదయం 6–30గంటల నుంచి 8గంటల వరకు ధ్యానం, ఉపదేశ ప్రవచనాలు, సాయంత్రం 5–30 గంటల నుంచి 7 గంటల వరకు మహాభారత సారాంశం–మానవ జీవితం' అంశంపై జ్ఞాన చైతన్యానంద స్వామిజీ ప్రవసనాలుంటాయన్నారు. ఈనెల 17 నుంచి 20 వరకు ఆచార్య సత్యమిత్ర ఆర్య ప్రవజనాలుంటాయని, 21 గురుపౌర్ణమి నుంచి జ్ఞాన చైతన్య నంద ప్రవచనాలుంటాయని ప్రతినిధి రమేష్ పేర్కొన్నారు.

కల్కి ఆలయంలో అన్నదానం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి శ్రీకల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. దాతలు కొమిరిశెట్టి పావని–దిగంబర్‌లను కల్కి ఆలయ సేవా సమితి ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, బాలు, విజయ్, సిద్దంశెట్టి శ్రీనివాస్, పార్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'అమ్మమాట–అంగన్‌వాడీ బాట'


నస్రుల్లాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


చీనూర్‌లో..

తల్లిదండ్రులు తమ ఆరేళ్లలోపు చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడీల్లో చేర్పాలని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం ఆయా గ్రామాల్లో అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చిన్నారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీలు తీశారు.


భిక్కనూరులో..


బీర్కూర్‌లో..


ముగ్దుంపూర్‌లో..


బీబీపేటలో..


పిట్లంలో..

విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మత్తమాల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వివరించారు. దోమలు కుట్టకుండా చూసుకోవాలని, మంచి ఆహారం తీసుకోవాలని, బయట ఆహారం తినవద్దన్నారు.

కస్తూర్బాలో భోజనం పరిశీలన



నిజాంసాగర(జుక్కల్) : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు వడ్డిస్తున్న భోజనాన్ని మంగళవారం కాంప్లెక్స్ హెచ్‌ఎం రాంచందర్ పరిశీలించారు. కస్తూర్బాల్లో విద్యార్థినీల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఆయన వెంట కస్తూర్బా ప్రిన్సిపాల్ సరోజన, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి


మాచాపూర్‌లో మొక్కలను నాటుతున్న ఆర్డీవో


దుర్కిలో..


శెట్పల్లి సంగారెడ్డి శివారులో..


దోమకొండలో..

ఎల్లారెడ్డి : ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని మాచాపూర్ గ్రామంలోని జీపీ కార్యాలయం ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్ తదితరులున్నారు.

నస్రుల్లాబాద్‌లో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : నాటిన ప్రతి మొక్కను కాపాడాలని మండల ప్రత్యేక అధికారి దయానంద్ అన్నారు. మంగళవారం మండలంలోని దుర్కి గ్రామంలో బృహత్‌పల్లి ప్రకృతివనంను పరిశీలించారు. వనమహోత్సవంలో మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా అధికారులదే అన్నారు. ఆయన వెంట టీఏ లావణ్య, ఉపాధి హామీ అధికారులు ఉన్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి, శెట్పల్లి జీపీల్లో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా ఆయా శాఖల అధికారులు మొక్కలు నాటారు. గ్రామాల్లో పొలం గట్లపై, పాఠశాలలు, ఇంటి పరిసరాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు.

దోమకొండలో..

దోమకొండ : వన మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం మొక్కలు నాటారు. నాటిన మొక్కలను వంద శాతం సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు రవీందర్, రాంచంద్రం, నవిత, జ్యోతి, మమత, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో మన్నె ప్రభాకర్

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని మాచాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను ఆర్డీవో మన్నె ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న రిపేర్ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్ తదితరులున్నారు.

సంక్షిప్తం

పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

బీబీపేట : ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా మండలంలో పనిచేసే ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు మంగళవారం బదిలీ అయ్యారు. మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో పనిచేస్తున్నటువంటి ఇంతియాజ్ సదాశివనగర్ మండలం తిర్మన్‌పల్లికి, యాడారం గ్రామంలో పని చేస్తున్న కార్యదర్శి బాలకృష్ణగౌడ్ భిక్కనూరు మండలం గుర్జకుంట గ్రామానికి, మాందాపూర్ గ్రామంలో పనిచేస్తున్న కార్యదర్శి నవీన్ భిక్కనూరు మండలం సిద్దరామేశ్వర్‌నగర్‌కు బదిలీ అయ్యారు. వీరి స్థానంలో తుజాల్‌పూర్‌కు రాజశేఖర్, యాడారంకు అఖిల, మాందాపూర్ గ్రామానికి గంగుబాయి, ఇస్సానగర్‌కు నరేందర్‌లు వచ్చారు.

నర్సరీ పరిశీలన

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని బ్రహ్మాజీవాడి శివారులో ఉన్న నర్సరీని మంగళవారం మండల ప్రత్యేకాధికారి రాజారాం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలను నాటాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితాహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో హెప్సీబా రాణి, కార్యదర్శి కల్యాన్, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపెద్దలు ఉన్నారు.

లింగంపేట మండలంలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని నల్లమడుగు, లింగంపేట గ్రామాల్లోని నర్సరీలను మంగళవారం మండల ప్రత్యేకాధికారి రాజు పరిశీలించారు. మొక్కలు ఇంటింటికి పంపిణీ చేసి వాటి సంరక్షణ చేపట్టేలా చూడాలన్నారు.

రాజంపేటలో పంటలు..

రాజంపేట : రాజంపేట గ్రామ పరిధిలోని వివిధ పంటలను మంగళవారం మండల వ్యవసాయాధికారిని సుప్రజ్యోతి పరిశీలించారు. ప్రస్తుత వానాకాలంలో సాగుచేసిన పంటల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. సోయాబీన్ పంటలో ఆశించే పురుగులైన బీహార్ గొంగళి పురుగు, శనగపచ్చ పురుగు నివారణ చర్యల గురించి రైతులకు వివరించి దీని నివారణకు క్లోరిపైరీఫాస్ (20% ఈఎస్) 1.5 లీటర్లు ఒక ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి (ఎల్లారెడ్డి) : మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామశివారులో మంగళవారం ఎల్లారెడ్డి వ్యవసాయ సహాయ సంచాలకులు వీరస్వామి పంటలను పరిశీలించారు. ఖరీఫ్‌లో వేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొక్కజొన్న, సోయబీన్ పంటలను యజమాన్య పద్ధతుల ద్వారా పండించాలన్నారు. శాస్త్రవేత్తలు అనీల్‌రెడ్డి, రేవంత్ ఏవో శ్రీకాంత్, రైతులు వెంకట్‌రావు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పిట్లం(జుక్కల్) : వాహనదారులు తప్పకుండా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఎస్సై లింబాద్రి పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలంలోని పిట్లం – బాన్సువాడ రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెడతామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.